


# పోరు తెలంగాణ

డిజటల్ తెలుగు దినపత్రిక





కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 గురువారం 27- 08 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04


## చైనా అధ్యక్షుడి పర్యటనకు రంగం సిద్ధం? కీలక భేటీలో దోవల్

- బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌కు రానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పర్యటనకు అవకాశం
- ఏడేళ్ల తర్వాత భారత్‌లో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్
- సరిహద్దు అంశాలపై చర్చల కోసం బీజింగ్‌లో అజిత్ దోవల్
- చైనా విదేశాంగ మంత్రితోనూ భేటీ కానున్న జాతీయ భద్రతా సలహాదారు



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న బ్రిక్స్ (దీ=×జూ) సదస్సులో పాల్గొనేందుకు ఆయన సెప్టెంబరు 12, 13 తేదీల్లో ఇక్కడికి రానున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే, దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

- శక్తిమంతంగా, గౌరవంగా ఉన్నప్పుడే ముగించడం మేలని వ్యాఖ్య
- అమెరికాను ప్రపంచమంతా ద్వేషిస్తోందన్న పెజెష్కియాన్
- కొనసాగుతున్న ప్రతిష్ఠంభన.. మధ్యవర్తిత్వం చేస్తున్న ఒమన్



అమెరికాతో నెల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ - మిగతా 2 లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ విదేశీ విద్య అందిస్తారంట!



- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?



- 22వ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ - మిగతా 2 లో

# సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!
- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన



తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు.

# బెంగళూరులో విజృంభిస్తున్న హెచ్1ఎన్1.. ఢిల్లీ కంటే తీవ్రమా?

- ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో పెరుగుతున్న హెచ్1ఎన్1 కేసులు
- బెంగళూరు వాతావరణం వల్లే వ్యాధి వ్యాప్తి ఎక్కువ కాలం
- ఇది కొత్త రకం వైరస్ కాదని స్పష్టం చేసిన ఐసీఎంఆర్
- యాంటీబయాటిక్స్ సొంతంగా వాడొద్దని వైద్యుల హెచ్చరిక
- వ్యాక్సినేషన్‌తో వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచన



దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరులలో హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ) కేసులు పెరుగుతున్నప్పటికీ, బెంగళూరులో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉందని చెప్పలేమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల - మిగతా 2 లో

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

ఇకపై అంతా డిజిటల్!



- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పులు అమలు

విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. - మిగతా 2 లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్



- భుజానికి ఆయుర్వేద వైద్యం చేయించుకోనున్న పవన్
- త్రిస్సూర్ సమీపంలోని ఆసుపత్రిలో ప్రత్యేక థెరపీ
- ఇటీవలే భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న జనసేనాని
- కొచ్చి విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి పయనం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేరళ చేరుకున్నారు. - మిగతా 2 లో

# ఏపీలో కీలక రహదారికి కేంద్రం నిధులు మంజూరు

- గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- ఎన్డీఏ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో జాతీయ రహదారికి రూ. 840 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- పోలవరం, గోదావరి ఘాట్లకు మెరుగుపడనున్న కనెక్టివిటీ
- రైతులు, భక్తులకు లబ్ధి చేకూరుస్తుందని హర్షం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కీలకమైన జాతీయ రహదారి

## నారా లోకేశ్ విద్యార్థుల్లో విద్యార్థిగా టీచర్లలో టీచర్ గా..!



- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం

విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ - మిగతా 2 లో

# బాల్కొండ మండల కేంద్రంలో గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్ట్




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : బాల్కొండ మండల కేంద్రంలో వన్నెల్ బి వరద కాలువపై,బాల్కొండ మల్లన్న గుట్ట సమీపంలో గంజాయి సేవిస్తున్న 31 మంది యువకులను పోలీసులు పట్టుకున్నారు. విచారణలో భాగంగా గంజాయి విక్రయించే వ్యక్తి వద్ద 40 గ్రాముల ఎండు గంజాయి, ఒక మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయించే వ్యక్తిని రిమాండు కు తరలించి, గంజాయి సేవిస్తున్న వారిని అడిక్షన్ సెంటర్లకు పంపే దిశగా వారిపై కేసు నమోదు చేసినట్లు బాల్కొండ ఎస్సై శైలేందర్ తెలిపారు.

# ప్రశంసించిన జిల్లా జడ్జి సునీత



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కోర్టులో సునీత కుంచాల ప్రిన్సిపల్ డి జిల్లా జడ్జి పోస్టర్ ఆవిష్కరణ, అవగాహన సదస్సు సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని ప్రశంసించిన ప్రిన్సిపాల్ జడ్జ్ 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కోర్టులో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి పాలకుర్తి మండల అధ్యక్షుడు భీమనపల్లి పృథ్వీరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ప్రారంభమై 18 సంవత్సరాలు దాటిందని, ఇప్పటివరకు 1642 నేత్రదానాలు 160 శరీర దానాలు ,95 అవయవ దానాలు చేయించారు ఓదెల , అబ్బిడిపల్లి గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మరణానంతరం నేత్రదానం చేస్తామని ప్రతిజ్ఞ చేసి, ఈ ప్రతిని కలెక్టర్ కి సమర్పించారు ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, ఫౌండేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ కోండ్రా వేణు, సంతోష్, పాల్గొన్నారు.

# భద్రాచలం ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ రహీమున్నీసా బేగం సస్పెన్షన్

**భద్రాచలం ఆగస్టు 26 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : భద్రాచలం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎండు గంజాయి కేసులో నిందితుడు పోలీసుల అదుపు నుంచి తప్పించుకున్న ఘటనపై ఎస్ హెచ్ ఓఎస్.కె. రహీమున్నీసా బేగం, ఎక్సైజ్ కానిస్టేబుల్ సి.హెచ్. రవి కుమార్‌లపై సస్పెన్షన్ చేశారు .05.08.2026న గంజాయి కేసులోని ఏ1 నిందితుడు స్టేషన్ అదుపు లో నుంచి తప్పించుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. కేసు పంచనామా, ఇతర రికార్డులను తారుమారు/ఫోర్జరీ చేసి న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించేలా వ్యవహరించినట్లు ఎస్ హెచ్ ఓపై ఆరోపణలు నమోదయ్యాయి. ఘటనపై సమగ్ర శాఖాపరమైన విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పినపాక అభివృద్ధికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి



**మణుగూరు ఆగస్టు 26 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలనితెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వికలాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారు నీ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. నియోజకవర్గంలోని మారుమూల, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, వంతెనల సౌకర్యాలు సరిగా లేక ప్రజలు, రైతులు, విద్యార్థులు, రోగులు రవాణా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, కరకగూడెం, పినపాక, అల్లపల్లి, గుండాల మండలాల్లో ప్రజలకు అవసరమైన పలు బీటీ రోడ్లు, హై లెవల్ వంతెనల నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులకు ప్రభుత్వం త్వరితగతిన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, అవసరమైన నిధులు విడుదల చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు కల్పించి, ప్రజల రవాణా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

# కోమట్లగూడెంలో ఉచిత వైద్య శిబిరం

## గ్రేస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు





**పోరు తెలంగాణ,ఖమ్మం, చింతకాని మండలం, ఆగస్టు 26** : చింతకాని మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు ఆధ్వర్యంలో గ్రేస్ ఆస్పత్రి సహకారంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించిన సర్పంచ్, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా అవసరమైన వారికి వైద్య పరీక్షలు, సలహాలు అందించి మెరుగైన వైద్యం పొందేలా సహకరించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రేస్ ఆస్పత్రి యజమాని మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రేస్ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా శాంతి ర్యాలీ





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 26(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** మహా ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా మర్కజి జామే మసీదు అహ్లె సున్నత్ వల్జమాత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాల్వంచలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పాల్వంచ నటరాజ్ సెంటర్‌లోని జామా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ ఏరియా, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ మీదుగా సాగి తిరిగి నటరాజ్ సెంటర్‌లోని జామా మసీదు వద్ద ముగిసింది. ర్యాలీలో కొత్తగూడెం, ఇల్లందు, రామవరం, మణుగూరు, భద్రాచలం తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఫయాజుల్ హసన్ మాట్లాడుతూ మహా ప్రవక్త మొహమ్మద్ జననం యావత్ మానవాళికి శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని, తల్లి పాదాల చెంత స్వర్గం ఉందనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మహిళలకు గౌరవం, సమానత్వం కల్పించడంలో మహా ప్రవక్త చూపిన మార్గం ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ సందర్భంగా మతగురువులు కూడా తమ సందేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో మర్కజి జామా మసీదు కమిటీ కార్యదర్శి ఇబ్రహీం ఖురేషి, కోశాధికారి మీరా సాహెబ్, కమిటీ సభ్యులు జైనులావుద్దీన్, అక్బర్ అలీ, మస్తాన్ ఖురేషి, అబ్దుల్ రహీం, మతగురువులు రఫీ ఉద్దీన్, సర్ఫరాజ్, ఆలమ్, ఫరీద్ రాజ్ తదితరులతో పాటు వందలాది మంది ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# డీప్‌సైడ్ బ్లాక్ కోసం కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే పాయం కృతజ్ఞతలు



**మణుగూరు ఆగస్టు 26 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : మణుగూరు సింగరేణి ఓసీ–2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకుని, ఎంతో కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి పరిధిలోకి తీసుకురావడంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, చొరవకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ని శాలువాతో ఘనంగా సత్కరించి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర ప్రసాదాన్ని అందజేశారు. మణుగూరు ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన సింగరేణి ఓసీ–2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థ పరిధిలోకి రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు, కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. అదే విధంగా మణుగూరు, పినపాక నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిర్ణయం మరింత ఊతమిస్తుందని తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ సహకారంతో మణుగూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# వసతి గృహములకు భూమి పూజ, అభివృద్ధి పనులు పరిశీలన

## రూ.15 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం

## ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లా ఆగస్టు 26 ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఆలయంలో జరిగే అభివృద్ధి పనులను బుధవారం రోజున దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం తో కలిసి ఆలయ మ్యాఫ్ ను పరిశీలించారు తదుపరి దాతల సహకారంతో నూతనంగా నిర్మాణాలకు తలపెట్టిన భక్తుల సౌకర్యార్థం 22 వసతి గృహాల సముదాయానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రూ.1.30 కోట్లతో రోడ్లు, లైటింగ్ సిస్టం ,ఇతరత్రా అభివృద్ధి పనులను చేపట్టినట్టు రూ.15 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందుకోసం స్థపతితో కలిసి ఆలయ ఆవరణలో పరిశీలించినట్లు తెలిపారు. ఆలయానికి కొత్తగా రాజ గోపురాలు, రాతి శిల్పాలతో ప్రకారం నిర్మించి సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ నుండి మరో 8 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు కానున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సదయ్య,కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ , మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ , మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి, సర్పంచులు తంగళ్ళ నరసింహారెడ్డి, గోలి లింగారెడ్డి, పుప్పాల స్వప్న శంకర్, నిమ్మ నాయక్, ఉప సర్పంచులు మూల సంపత్ రెడ్డి, మండల ఉపసర్పంచుల పోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ .బైరి రవి, కుంచం మల్లయ్య, అంకం రమేష్, రాపల్లి రాజయ్య, కాని గంటి ఎర్ర శంకరయ్య,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు





**మహేశ్వరం, ఆగస్టు 26, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో బుధవారం మిలాద్ ఉన్ నబీఫ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మహేశ్వరంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జననం యావత్ మానవాళికి శాంతి, ప్రేమ సోదర భావం మానవత్వానికి మార్గదర్శకంగా నిలుస్తుందని వక్తలు కొనియాడారు. సమానత్వం కల్పించడంలో మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ పరిధ్, ఉపాధ్యక్షుడు ఎస్ కె ఆజాం, మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఎంఏ సమీర్ పెద్దలు అబుబాకర్, సలీం ఖాన్, అహ్మద్ మోసిన్ ఖాన్, షకీల్ అలీ, సయ్యద్ ఆదిల్ అలీ, హాజి బాబా, ఇర్షాద్, ఇమాం సాబ్, అమేర్ అలీ, అబ్బాస్ మెయిన్ ఖాన్, ఇఫ్తార్ రషీద్, రిజ్వాన్, అబ్దుల్లా, చౌకత్ అలీ ముస్లిం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బన్సీదర్, కౌసల్య భాయ్ లాహోటి గార్ల స్మారకార్థముగా చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు:** 41 మందికి ఉచిత కంటి ఆపరేషన్స్ విజయవంతం తేది.24.08.2026 సోమవారం నాడు ఆధ్వర్యంలో బన్సీదర్, కౌసల్య భాయ్ లాహోటి గార్ల స్మారకార్థముగా చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం కరీంనగర్ లోని రేకుర్తి ఉదార నేత్ర వైద్యశాల వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. విజయవంతమైన కంటి ఆపరేషన్స్ తో 41 మంది నేడు చెన్నూర్ కు తిరిగి వచ్చారని చెన్నూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కంటి ఆపరేషన్స్ అయిన వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. వారికి కంటికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి రేకుర్తి డాక్టర్లు చెప్పిన విధంగా చుక్కల మందులు వాడాలని, తేది.01.09.2026 మంగళవారం నాడు తప్పకుండా రేకుర్తి కంటి ఆసుపత్రికి వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఐ పేషంట్లకు బ్రెడ్ పంపిణి చేశారు. ఐ పేషంట్లు ఆనందంతో మాట్లాడుతూ మా లాంటి నిరుపేదలకు ఇంత గొప్ప సేవ సేవ చేస్తూన్న రేకుర్తి కంటి ఆసుపత్రి యాజమాన్యానికి, డాక్టర్లకు మరియు చెన్నూర్ లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ లయన్ జాడి తిరుపతి, ప్రధాన కార్యదర్శి కప్ప ప్రతాప్ సింగ్,బొల్లంపల్లి నాగరాజా గౌడ్ , పప్పిరెడ్డి దీక్షిత్, శ్రీధర్,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, ఆగస్టు 26:** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటి అర్మ్‌డ్ రిజర్వ్‌డ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహస్తూ.. ఏఆర్ఎస్సై గా ఉద్యోగోన్నతి పొందిన కె.ఆదినారాయణ, షేక్. ఖాసీం సాహెబ్, ఏ .రామస్వామి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ఉద్యోగోన్నతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి,మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొంటూ, నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ఫరీద్ పేట్, వాడి, రామేశ్వర్ పల్లి సొసైటీ విండో డైరెక్టర్ గా రుణపడి ఉంటా. మాజీ డైరెక్టర్ బైండ్ల కళావతి రామస్వామి



**కామారెడ్డిజిల్లా ప్రతినిధి ఆగస్టు 26. (పోరు తెలంగాణ న్యూస్)** : కామారెడ్డి జిల్లా ఉమ్మడి మాచారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ గా ఫరీద్ పేట్, వాడి, బండ రామేశ్వర్ పల్లి గ్రామాల రైతులకు సేవలు అందించేందుకు రెండుసార్లు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 13 సంవత్సరాల గా అవకాశం ఇచ్చి ఆశీర్వదించి రెండుసార్లు డైరెక్టర్గా రైతులకు సేవ చేసేందుకు అవకాశం వచ్చిందన్నారు. నేను డైరెక్టర్ గా పరిధ్ పేట్ గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. వాడి,బండ రామేశ్వర్ పల్లి లో గ్రామాల రైతులకు ఇబ్బంది లేకుండా గోదాం కట్టడం జరిగిందని, గోదాం లేనప్పుడు మూడు గ్రామాల ప్రజలు వెళ్లకుండా మాచారెడ్డి గోదాములకు వెళ్లి రైతులు యూరియా తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు గ్రామాల రైతులకు ఒకే చోట గోదాం నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాబోయే కాలంలో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు.ఫరీద్ పేట్, వాడి, బండ రామేశ్వర పల్లి గ్రామాల రైతులకు బైండ్ల కళావతి రామస్వామి మాజీ డైరెక్టర్ 31 జనవరి 2013 నుండి 15 ఫిబ్రవరి 20 వరకు, రెండోసారి 15 ఫిబ్రవరి 20 నుండి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రైతులకు రుణపడి ఉంటామని తెలిపారు. రైతులకు కాకుండా ప్రజలందరికీ సదా మీ సేవలో ఉంటూ మీ ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులకై తోడ్పాటు చేస్తామని, ప్రజలు ఆశీర్వాదంతో ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేయడానికి ముందుకు వస్తామని ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ ముట్టడి

**రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరుగుతున్నది....**

**కొమురం భీం మాల కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి....**

**కొమురం భీం జిల్లా జాతీయ మాల మహానాడు కమిటీ పిలుపు....**



**పోరు తెలంగాణ ఆగస్టు 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** రోస్టర్‌లో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ మాల కులస్తులకు పిలుపునిచ్చారు రోస్టర్ విధానంలో 22వ పాయింట్ కేటాయింపుపై మాల సమాజంలో తీవ్ర అసంతృప్తి నెలకొందని జిల్లా కమిటీ పేర్కొంది .ఉద్యోగ నియామకాల్లో తమకు న్యాయమైన వాటా దక్కేలా రోస్టర్‌ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా మాల మేధావులు, సంఘాల ఆధ్వర్యంలో రోస్టర్ అంశంపై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడుతున్న నేపథ్యంలో రోస్టర్ విధానంలో సరైన మార్పులు చేయకపోతే మాల యువతకు ఉద్యోగ అవకాశాలు దెబ్బతినే అవకాశం ఉంది అని అన్నారు. మాల యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోస్టర్‌ను పునఃపరిశీలించి, 20లోపు రెండు పాయింట్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్‌పై ప్రభుత్వం దృష్టి సారించేలా ఆగస్టు 31న చేపట్టనున్న సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో మాల కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చారు.మన పిల్లల భవిష్యత్తు కోసం, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోసం ఐక్యంగా ఉద్యమించాలి. రోస్టర్ సవరణ జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తాం" పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి మాల కులస్తులు, యువత, అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ముల్కల శుభాష్ (రిటైర్డ్ ఎమ్మార్వో), బాబండ్ల పెల్లి నరసయ్య ,రెడ్డి గోపి,జిల్లా అధ్యక్షులు పరుస వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి ,ఉపాధ్యక్షులు, ఎడ్ల శ్రీనివాస్, మల్లెపల్లి రాజనర్సయ్య, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, ముత్తునూరి ప్రకాష్, రామిల్ల పురుషోత్తం, ఓడేటి తిరుపతి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మొక్కల పెంపకానికి నడుం బిగించిన పంచాయతీ పాలకవర్గం

**మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : సర్పంచ్ హరి ప్రసాద్**



**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 26 :** ఈరోజు నెక్కొండ మీద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. "నేటి మొక్కలే రేపటి చెట్లుగా మారి ఎంతోమందికి నీడనిస్తాయి. వర్షాలకు మూలాధారంగా ఉంటాయి. జీవరాశి కంతటికి చెట్లు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. వాతావరణం కాలుష్య రహితంగా ఉండేటట్లు చేసేవి చెట్లే" అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం తప్పనిసరి అని పిలుపునిచ్చారు. చెట్లను విరివిగా పెంచి భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్యా రవి, కందిక ఉమా వెంకన్న, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణురెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, దేవనబోయిన విజేందర్, రామారపు శిరీష రాము, కక్కెర్ల విజయ ఐలయ్య, ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆర్చరీ పోటీలు: అర్చరిఅధ్యక్షులు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి :దోమకొండ-ఆగస్టు 26.(పోరు తెలంగాణ న్యూస్:) :** ఆగస్టు 29న జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దోమకొండ ఫోర్ట్‌లో ఆర్చరీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఆర్చరీ పోటీలను దోమకొండ ఫోర్ట్ మరియు విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించారు. నేషనల్ స్పోర్ట్స్ డే ను పురస్కరించుకొని గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో బుధవారం ఆర్చరీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ ఇండియన్ రౌండ్ సబ్ జూనియర్ (బాయ్స్) విభాగంలో మొదటి స్థానంలో సుహాస్( బాన్సువాడ ), రెండో స్థానంలో అవినాష్( బాన్సువాడ ) , మూడో స్థానంలో సందీప్( బాన్సువాడ ), బాలికల విభాగంలో మొదటి స్థానంలో అంజలి( బాన్సువాడ ), ద్వితీయ స్థానంలో శ్రావ్య ( బాన్సువాడ ), తృతీయ స్థానంలో దివ్య (బాన్స్వాడ), జూనియర్ బాయ్స్ భాగంలో మొదటి స్థానంలో అరవింద్ ( బాన్సువాడ ), ద్వితీయ స్థానంలో రేహాన్ (దోమకొండ), తృతీయ స్థానంలో రామ్ చరణ్(దోమకొండ ), బాలికలు విభాగంలో మొదటి స్థానంలో శ్రీజ(దోమకొండ), ద్వితీయ స్థానంలో లైలా( బాన్సువాడ ), తృతీయ స్థానంలో అశ్విని ( బాన్సువాడ ) నిలిచారని అన్నారు. రికర్వ్ బాయ్స్ విభాగంలో మొదటి స్థానంలో అనుదీప్ (దోమకొండ), ద్వితీయ స్థానంలో నవీన్ (దోమకొండ), తృతీయ స్థానంలో నితీష్ (దోమకొండ), బాలికలు విభాగం లో మొదటి స్థానంలో ఇందు (దోమకొండ), ద్వితీయ స్థానంలో వర్షిని (దోమకొండ), తృతీయ స్థానంలో నక్షత్ర (దోమకొండ) నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ గౌడ్ -- అధ్యక్షులు, మోహన్ రెడ్డి కార్యదర్శి, బాబ్జి గణేష్ అలాగే ఆర్చరీ కోచ్‌లు ప్రతాప్ దాస్ మరియు పీర్యా నాయక్ పాల్గొని పోటీల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు ప్రతిభను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్చరీ పోటీలను నిర్వహించడం జరిగింది.

# డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మహేశ్వరం బార్ అసోసియేషన్ నాయకులు



**మహేశ్వరం, ఆగస్టు 26, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మహేశ్వరం బార్ అసోసియేషన్ నేతలు బుధవారం కలిశారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు. మహేశ్వరంలో 9వ అడిషనల్ జడ్జ్ కోర్టు కేటాయింపు విషయంలో అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్ర రెడ్డి, సీనియర్ న్యాయవాదులు హరికృష్ణ గౌడ్, కొండారెడ్డి, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మళ్లింపుపై కఠిన చర్యలు


**సివిల్ సప్లైస్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పోరు తెలంగాణ, రామగుండం మంచిర్యాల ఆగస్టు 26 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా,అక్రమ నిల్వ, మళ్లింపును అరికట్టేందుకు పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, మళ్లించడం వల్ల వారికి నష్టం కలుగుతుందని సీపీ పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం,నిల్వ చేయడం,ఇతర ప్రాంతాలకు తరలించడం, మళ్లించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులతోపాటు, వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వ్యక్తులు, వాహనదారులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు, అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,సివిల్ సప్లైస్ అధికారులు కె. శ్రీనాథ్ (డీసీఎస్‌వో), సంతోష్ సింగ్ (డీటీ, పెద్దపల్లి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భీమారం మండల వార్డ్ మెంబర్ ఫోరం ఇంచార్జిగా కోట రవి





TELANGANA WARD MEMBERS FORUM
Office : 5-5-2/29/4, Boduppal, Medchal Malkajgiri, Hyderabad - 500092
Reg No: 423/2026

Nagabelli Jyothi
(State Founding President)

Date: 25th August, 2026

Appointment Latter

Below are the appointment details for the BHEEMARAM Mandal Incharge representing Mancherial District.

| S. No | Name | District | Mandal | Designation |
|---|---|---|---|---|
| 1 | Kota Ravi | Mancherial | Bheemaram | Mandal Incharge |

Appointment Details

- We are pleased to formally appoint the designated candidate as the Mandal In-charge for **Bheemaram Mandal, Mancherial District**, under the **Telangana Ward Members Forum.**
- We are confident that you will execute your responsibilities with dedication, leadership, and commitment effectively strengthening the organization and amplifying the voice, initiatives, and welfare activities of the ward members across the mandal.
- This appointment is formal and effective immediately.

*Congratulations on your appointment. We wish you immense success in leading our organizational efforts and community outreach forward.*

Mukta Santosh Kumar
District Incharge
Mancherial

Nagabelli Jyothi
(State Founding President)
Telangana Ward Members Forum

**పోరు తెలంగాణ మంచిర్యాల ఆగస్టు 26 :** తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థను మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి అనుమతితో మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి ముక్త సంతోష్ కుమార్ భీమారం మండల వార్డు మెంబర్ల ఫోరం ఇన్‌చార్జిగా కోట రవి ని నియమించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి సల్పల విష్ణువర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్త సంతోష్ కుమార్ మాట్లాడుతూ, వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ, తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోట రవి ని ఆకాంక్షించారు. వార్డు సభ్యుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు ఫోరం ద్వారా నిరంతరం కృషి చేస్తామని కోట రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో భీమారం మండల నాయకులు కొక్కుల నరేష్ , వార్డ్ మెంబర్ కిరణ్య బాబు , తదితరులు పాల్గొన్నారు.

# డిటర్జెంట్ పౌడర్ తయారీపై రెండు రోజుల శిక్షణ

**30 మంది మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ....**






**పోరు తెలంగాణ ఆగస్టు 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో రెండు రోజుల డిటర్జెంట్ పౌడర్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో 30 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా డిటర్జెంట్ పౌడర్ తయారీకి అవసరమైన ముడి పదార్థాలు, తయారీ విధానం, ప్యాకేజింగ్ తదితర అంశాలను వివరించారు. అంతేకాకుండా పాల్గొన్న మహిళలకు ప్రాక్టికల్‌గా డిటర్జెంట్ పౌడర్ తయారు చేసే విధానాన్ని నేర్పించారు. మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందించి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జి.ఎం (హెచ్,ఆర్ఎ ఐ,ఆర్) గిరి, డిప్యూటీ మేనేజర్ మనోహర్, సీఎస్ఆర్ ప్రతినిధులు సుశీల, శివ, శిక్షకులు భాగ్యలక్ష్మి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు






**పోరు తెలంగాణ, పెద్దపల్లి, ఆగస్టు 26 :** ఓదెల మండలం మడక గ్రామంలో మరియు ఎలిగేడు మండలం లాలపల్లి, ధూళికట్ట గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.5 లక్షల నిధుల మంజూరుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లను" బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించాడు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం రోజున పలు వివాహ శుభాకార్యాలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, సింగిల్ విండో చైర్మన్ లు , మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో మదర్ థెరిసా 116వ జయంతి ఉత్సవాలు



**పోరు తెలంగాణ ఆగస్టు 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మదర్ థెరిసా 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ మదర్ థెరిసా జీవితాంతం మానవ సేవను మాధవ సేవగా భావించి సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ జిల్లా అధ్యక్షులు దుర్గం శ్యామ్‌రావు, సమాజ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్‌రావు లహిజి దుర్గే, బౌద్ధ ఉపాసకులు ప్రకాష్ ఉప్రే, దొంగ్రే బిక్షపతి, మహుల్కర్ అరుణ్, జాడే మారుతి, ఇంద్రజిత్ ఉప్రే, భీమ్‌రావు, వెంకటి జాడే, తిరుపతి, సుదర్శన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

## అందరి సహకారంతో ముందుకు:సర్పంచ్ బాపూజీ....



**పోరు తెలంగాణ ఆగస్టు 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామానికి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తూ ముందుకు సాగుతున్న నాయకత్వం గ్రామంలో ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. గ్రామ ప్రజల అవసరాలను తెలుసుకోవడం, స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేయడం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. సర్పంచ్ అంటే కేవలం గ్రామపంచాయతీ కార్యాలయంలో కూర్చొని పరిపాలన సాగించే వ్యక్తి కాదని.. ప్రజల మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి మార్గం చూపాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధి అన్న భావనతో వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ పనిచేస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ ఆలోచనతోనే గ్రామంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నారని అంటున్నారు.

**ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి**

గ్రామంలో రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలువలు, ప్రజా వసతులు వంటి అనేక అంశాలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సర్పంచ్ గుర్తిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఏ సమస్య వచ్చినా దానిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటున్నారు. గ్రామంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్న తీరు ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగిస్తోందని అంటున్నారు.

**ప్రజలతో నేరుగా మమేకం**

గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని భావిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంపై సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలుస్తోంది. తమ సమస్యలను చెప్పేందుకు వచ్చిన గ్రామస్థులతో మాట్లాడటం, వారి ఇబ్బందులను తెలుసుకోవడం, సాధ్యమైన పరిష్కార మార్గాలను సూచించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రజలతో దూరంగా ఉండే నాయకత్వం కంటే ప్రజల మధ్య ఉండే నాయకత్వమే గ్రామానికి ఉపయోగకరమని భావిస్తూ ముందుకు సాగుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, రైతులు, కార్మికులు, పేద కుటుంబాలు ఇలా అన్ని వర్గాల సమస్యలను సమానంగా పరిగణనలోకి తీసుకోవాలనే ఆలోచనతో పనిచేస్తున్నారని అంటున్నారు.

**అభివృద్ధి పనుల్లో వేగం.. నాణ్యతపై దృష్టి**

గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా పూర్తి కావాలన్నదే సర్పంచ్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై దృష్టి సారిస్తూ గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి దశలవారీగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలిస్తూ అవసరమైన చోట సంబంధిత సిబ్బందికి సూచనలు చేయడం ద్వారా పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలనే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. గ్రామ భవిష్యత్‌పై ప్రత్యేక ప్రణాళిక ప్రస్తుత సమస్యలను పరిష్కరించడమే కాకుండా రాబోయే రోజుల్లో గ్రామానికి అవసరమయ్యే మౌలిక వసతులపై కూడా ముందుగానే దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సర్పంచ్ భావిస్తున్నారని సమాచారం. గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు అవసరమైన వసతులను మెరుగుపరచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో ప్రతి అభివృద్ధి పని వెనుక ప్రజల అవసరం ఉండాలే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలు ఉండకూడదనే విధంగా పాలన సాగించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాంటి విధానంతో ముందుకు సాగితే గ్రామానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని అంటున్నారు.

**అందరి సహకారంతోనే అభివృద్ధి**

గ్రామాభివృద్ధి ఒక్క సర్పంచ్‌తోనే సాధ్యం కాదని.. వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సర్పంచ్ భావిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అందుకే రాజకీయాలకు అతీతంగా గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరినీ కలుపుకుని వెళ్లే ప్రయత్నం అవసరమని పలువురు సూచిస్తున్నారు. గ్రామంలోని భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి అభివృద్ధి విషయంలో ఏకాభిప్రాయంతో ముందుకు సాగితే గ్రామానికి మరిన్ని నిధులు, మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే అసలు పరీక్ష ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామానికి గుర్తుండిపోయే అభివృద్ధి చేయడం సర్పంచ్‌కు ముందున్న ప్రధాన బాధ్యత. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కారానికి చొరవ చూపుతూ, అభివృద్ధి పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పదవి ఉన్నంతకాలం ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి వాటి కోసం కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని పలువురు పేర్కొంటున్నారు.

**గ్రామ ప్రగతే లక్ష్యంగా..**

ప్రజల సమస్యలపై స్పందన.. అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి.. అధికారులతో సమన్వయం.. గ్రామస్థులతో నిరంతర సంప్రదింపులు.. భవిష్యత్ అవసరాలపై ప్రణాళిక.. ఇవన్నీ కలగలిపి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలనే ప్రయత్నం కొనసాగుతోందని స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రజల విశ్వాసాన్ని బలంగా చేసుకుంటూ.. గ్రామ అవసరాలను అర్థం చేసుకుంటూ.. అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్న సర్పంచ్ నాయకత్వం రానున్న రోజుల్లో గ్రామానికి మరింత మేలు చేకూర్చాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**అశ్వాపురం । ఆగస్టు 26: పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** అశ్వాపురం మండలం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలి ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు పనులను వేగవంతం చేస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి జాప్యం లేకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ఈ నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించి వారి వ్యవసాయానికి భరోసా కల్పించడమే తన లక్ష్యమని, ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జీవితాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు



**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో నిరుద్యోగ యువత జీవితాలతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఖాళీల భర్తీ,ఉద్యోగ హక్కు కోసం యువత సంఘటితం కావాలని సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ జూలూరుపాడు మండల మహాసభ స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చీమకుర్తి సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాల భర్తీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు . ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలు సకాలంలో పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ,ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలు తగ్గి యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనను హక్కుగా కాకుండా ఎన్నికల హామీలకే పరిమితం చేస్తున్నాయని విమర్శించారు . స్థానిక ఉపాధి అవకాశాలు పెంచే పరిశ్రమలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం,స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, యువజన సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ ,కొండా వీరయ్య, ఊడల బరగడ రమేష్, సుధా, ఎస్కే బోలే మియా,సతీష్,వంశీ వెంకటేశ్వర్లు, సురేష్, నరేష్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## ఎథిక్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్‌లో సత్తా




**పోరు తెలంగాణ,మంచిర్యాల జిల్లా ఆగస్టు 26 :** ఎథిక్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని, మంచిర్యాల జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీలను మంచిర్యాల జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించింది. అజ్మా మరియం, రణ్‌వీర్ వర్మ, ఆద్య సాయి కొండపర్తి జిల్లా స్థాయి పోటీల్లో ఎథిక్ అకాడమీ తరఫున పాల్గొన్నారు. అజ్మా మరియం, రణ్‌వీర్ వర్మలు రజత పతకాలు సాధించి, టాప్--10 ప్రదర్శనకారుల్లో స్థానం సంపాదించారు. దీంతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి విద్యార్థుల విజయాలను అభినందించారు. క్రీడలు, యోగాసన పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొని, విద్యకు మించిన ఇతర రంగాల్లో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. యోగ మాస్టర్ శ్రీనివాస్ విద్యార్థుల అంకితభావం, కృషిని అభినందించారు. వారి సాధన మరింత మంది పిల్లలకు యోగాసనం నేర్చుకోవడానికి, పోటీ కార్యక్రమాల్లో పాల్గొనడానికి స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు విజేతలను అభినందించి, భవిష్యత్తులో జరిగే పోటీల్లో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**పోరు తెలంగాణ ఆగస్టు 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి కాగజ్‌నగర్:** మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకునే మిలాద్-ఉన్-నబీ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త చూపిన దయ, నిరాడంబరత, శాంతి, సోదరభావం, మానవ సేవా మార్గాలు సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రవక్త బోధించిన మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించి, పరస్పర ప్రేమ, సోదరభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజలందరిలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని ఆయన కోరారు. కాగజ్‌నగర్ ప్రజలు సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని విజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## AIYF జూలూరుపాడు మండల అధ్యక్ష కార్యదర్శులుగా బరగడ రమేష్,చల్లగుండ్ల సతీష్ ఎన్నిక





**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులుగా జూలూరుపాడు భగత్ సింగ్ కాలనీకి చెందిన బరగడ రమేష్, మండల కార్యదర్శిగా వెంగాన్నపాలెం గ్రామానికి చెందిన చల్లగుండ్ల సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు మండల సహాయ కార్యదర్శులుగా చీమకుర్తి సంతోష్,అనుమల అశోక్,ఎస్కే బోలె మీయను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పదిమల్ల రామకృష్ణ,కోటె నరేష్,చాట్ల రామనాథం,వీరితోపాటు 13 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## నిరుద్యోగ యువకులు ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి చేసుకోండి ఎస్ హెచ్ ఓ బూర్గంపాడు

**బూర్గంపాడు ఆగస్టు 26 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సూచనల మేరకు, నూతనంగా వెలువడనున్న పోలీస్ రిక్రూట్మెంట్‌కు సంబంధించిన కానిస్టేబుల్ ఎస్సై ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ఉచిత వసతి కల్పించబడినని బూర్గంపాడు ఎస్ హెచ్ ఓ తెలిపారు ఈ అవకాశాన్ని పొందదలచిన అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసి, ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో సమర్పించవలెను కావున, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిందిగా పోలీసులు కోరారు

# శ్రీరాంపూర్‌లో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సమావేశం

**పోరు తెలంగాణ, మంచిర్యాల, ఆగస్టు 26 :** 27-08-2026 న శ్రీరాంపూర్ సీసీ లోని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో 'తలసేమియా వెల్ఫేర్ సొసైటీ' కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు . ఈ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చుంచు శంకర్ వర్మ అధ్యక్షతన జరిగింది. తలసేమియా మరియు సికిల్ సెల్ బాధితులు ఎదుర్కొంటున్న పలు వైద్య, సాంకేతిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన కార్యవర్గం, క్రింది కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

**ముఖ్యమైన తీర్మానాలు:**

**ల్యూకోసైట్ ఫిల్టర్ల సరఫరా పునరుద్ధరణ కోసం పోరాటం:**

మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లోని తలసేమియా, సికిల్ సెల్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్‌లో గత 7-8 నెలలుగా ల్యూకోసైట్ ఫిల్టర్లను ఇవ్వడం లేదు. ఈ ఫిల్టర్లను వెంటనే పునరుద్ధరించే వరకు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడాలని తీర్మానించారు.

**రక్త నిల్వల పెంపు ఉ క్రమబద్ధమైన రక్తదాన శిబిరాల నిర్వహణ:**

తలసేమియా, సికిల్ సెల్ పిల్లలకు రక్తం కొరత రాకుండా ఉండటానికి క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి. దీనికై జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖాధికారులు మరియు స్వచ్ఛంద సంస్థలను కలిసి వినతిపత్రాలు అందజేయాలని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయ సహకారాలతో రక్తం నిల్వలను పెంచేందుకు కృషి చేయాలని తీర్మానించారు.

**వైద్య సమస్యల పరిష్కారానికి చర్యలు:**

ఇటీవల తలసేమియా బాధితులు మరియు వారి తల్లిదండ్రులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఎదుర్కొంటున్న వైద్య మరియు ఇతర సాంకేతిక సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం చూపేలా ఒత్తిడి తీసుకురావాలని తీర్మానించారు.

**రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల పెంపు:**

ప్రతి తలసేమియా, సికిల్ సెల్ బాధిత పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. సొసైటీలో సభ్యత్వాన్ని పెంచుకోవడం ద్వారా రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ నిర్వహణలో కీలక పదవులు సాధించి, బాధితులకు మరింత మెరుగైన సేవలు అందించాలని తీర్మానించారు.

**ఇంచార్జ్‌లకు పూర్తి అధికారాలు ఉ ఇతరుల జోక్యం నివారణ:**



రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లోని తలసేమియా ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్ ఇంచార్జ్‌లుగా వ్యవహరిస్తున్న కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మలకు బాధ్యతలు ఇచ్చినట్లే ఇచ్చి, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీలోని కొంతమంది ఇతరులు అనవసర పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ పరిస్థితిని ఖండిస్తూ, ఇంచార్జ్‌లు స్వతంత్రంగా బాధ్యతలు నిర్వర్తించేలా, ఇతరుల జోక్యం లేకుండా పూర్తి అధికారాలు కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు.

**ఆరోగ్యశ్రీ నిధుల విడుదలకై వినతులు:**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి రావాల్సిన సుమారు 3 కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ నిధులను తక్షణమే విడుదల చేయించాలి. ఈ నిధులు త్వరగా వచ్చేలా తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసి, నిధుల సాధనకు కృషి చేయాలని తీర్మానించారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చుంచు శంకర్ వర్మ లతో పాటు సొసైటీ నాయకులు:

ఎస్. అశోక్ కుమార్
దుర్గం శ్రీనివాస్
దుర్గం వెంకటేష్
బొజ్జ వెంకటయ్య
కర్రు శ్రీనివాస్
కృష్ణ స్వామి
రత్నం తిరుపతి
బండ అవినాష్
ఏ. కమల
పి. సుమలత

## పనీర్ వర్సెస్ గుడ్లు.. బ్రేక్ ఫాస్ట్‌లో ఏది బెస్ట్..? అసలు విషయం తెలిస్తే అవాక్కే..




బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు, పనీర్.. ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. రెండూ ప్రోటీన్ నిండిన ఆహారాలే. అయితే బరువు తగ్గడానికి, కండరాల పెరుగుదలకు, రోజంతా శక్తి కోసం ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలి..? గుడ్లను ఎందుకు పూర్తి ప్రోటీన్ అంటారు? పనీర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా మేలు చేస్తుంది..? మీరు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ చేయాలనుకుంటే చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ తక్షణ శక్తితో పాటు పోషకాలు, ముఖ్యంగా ఎక్కువ ప్రోటీన్ కావాలంటే గుడ్లు, పనీర్ మంచి ఎంపికలు. ప్రోటీన్ అధికంగా ఉండే ఈ రెండు ఆహారాలు పోషకమైనవిగా ఉండటంతో పాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇవి బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. కాబట్టి చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడతారు. కాబట్టి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మరింత మంచిదో ఇప్పుడు చూద్దాం.

### ఉడికించిన గుడ్లు: ఎందుకంత స్పెషల్?

గుడ్లను పూర్తి ప్రోటీన్ ఆహారం అంటారు. అంటే ఇందులో మన కండరాలు పెరగడానికి కావాల్సిన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఉదయం కనీసం రెండు గుడ్లు తింటే మీ మెదడు చురుకుగా పనిచేస్తుంది. జీవక్రియ, శక్తి స్థాయిలు మెరుగవుతాయి. గుడ్లలోని కొవ్వులు కంటికి కూడా చాలా మంచివి. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ దొరుకుతుంది. ప్రత్యేకంగా గుడ్డులోని తెల్లసొన తక్కువ కేలరీలతో స్వచ్ఛమైన ప్రోటీన్‌ను అందిస్తుంది. గుడ్లను ఉడికించి, ఆమ్లెట్‌గా లేదా అల్పాహారంగా చాలా విధాలుగా తినవచ్చు.

### పనీర్ ఎందుకు బెటర్..?

పనీర్ అనేది అత్యుత్తమ నాణ్యత గల ప్రోటీన్ యొక్క పవర్‌హౌస్. కండరాల పెరుగుదలకు, రోజంతా స్థిరమైన శక్తికి ఇది చాలా అవసరం. పనీర్ నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందుకే తిన్న తర్వాత చాలాసేపు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది పాలతో తయారు చేస్తారు కాబట్టి పనీర్‌లో కాల్షియం, పాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఎముకలు, దంతాలను గట్టిగా ఉంచుతాయి. పనీర్ ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా స్థిరమైన శక్తిని ఇస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారు ఉదయం తినడానికి ఇది సరైన ఆహారం.

### ఏది బెస్ట్..?

గుడ్లు పనీర్ రెండూ దాదాపు ఒకే రకమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. కాబట్టి ఒకదాని కంటే మరొకటి గొప్పదని చెప్పలేం. ఆరోగ్య నిపుణుల సలహా ఏంటంటే.. మీ ఆహారంలో అభిరుచి, పోషకాల వైవిధ్యాన్ని కొనసాగించడానికి.. ఒక రోజు ఉడికించిన గుడ్లు తింటే.. మరుసటి రోజు ఒక కప్పు పనీర్ తినండి. రెండింటి ప్రయోజనాలు పొందండి..

## స్వీట్ పొటాటో తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలా..! మరీ.. షుగర్ ఉన్నవాళ్లు తినొచ్చా..?




చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. అయితే, షుగర్ ఉన్నవారు చిలగడ దుంప తింటే ఏమౌతుందో తెలుసా.. ? చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. చిలగడదుంప రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు, పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనిని తిన్న తర్వాత త్వరగా ఆకలిగా అనిపించదు. బరువును నియంత్రణలో ఉంచుతుంది. చిలగడదుంప నుండి గరిష్ట ప్రయోజనం పొందడానికి, దాని సరైన ఉపయోగం తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..కొంతమంది చిలగడదుంపలను ఉడకబెట్టడం లేదా కాల్చి తింటారు. ఈ పండును పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తినవచ్చు. ఈ మృదువైన దుంప తినడానికి సులభం. విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఈ చిలగడదుంపల్లో విటమిన్ 6, మెగ్నీషియం, విటమిన్ సీతోపాటు, అధిక ఫైబర్, తక్కువ కొవ్వు , కేలరీలతో నిండి ఉంటుంది.




## కవన భైరాగి.. గోరటి వెంకన్న



అంబేద్కర్ వర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా

తెలుగునాట ఎందరో వాగ్గేయకారులున్నారు. మధ్యయుగాల నుంచి జీవన్ముక్తిని అన్వేషిస్తూ పాటలు పాడిన భక్త కవులున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో శైలి, ఒక్కో చారిత్రక సందర్భం. ఆధునిక యుగంలో ప్రజల కోసం కైగట్టి పాడిన వారెందరో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. అమెరికన్ ప్రజా వాగ్గేయకారుడు బాబ్‌డిలాన్‌తో పోల్చతగ్గ ఏకైక ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న. ప్రజల కష్టాల్ని, ఆనందాల్ని, హింసల్ని, దుఃఖాన్ని, కన్నీటిని, పీడల్ని కళ్లకు కట్టినట్టు అద్భుతంగా పట్టుకొని సమాజం ముందుంచుతారు. వివక్షను, అన్యాయాల్ని, ఆధిపత్యాన్ని, అణచివేతను, ధైర్యంగా గొంతెత్తి పాడి ప్రజల తరఫున ఒక పొలికేకగా, ఆర్తగీతిగా మారిపోతాడు. గోరటి వెంకన్న పాట వినని తెలుగువాడు, పాటలు లేని వేదికలు లేవంటే అతిశయోక్తి కాదు. గోరటి వెంకన్న పాట వింటే%ూ% బతుకు మీద ఒక ఆశ జనిస్తుంది. మృత్యువుకు చేరువలో ఉన్న ఒక వృద్ధుడిలో జీవితేచ్ఛను రగిలిస్తుంది. ఒక రైతు హృదయం తూనీగలా ఉప్పొంగుతుంది. ఒక సగటు మనిషికి పాట ఒక ఆయుధంలా మారుతుంది. బాధాసర్పదష్టులకు గుండెనిబ్బరాన్ని ఇస్తుంది. సత్యాన్వేషకులకు ఒక కొత్త దారి కనబడుతుంది. పల్లెలు సంబురం చేసుకుంటాయి. పక్షులు వేలకు వేలు ఆకాశంలో ఎగిరినట్టు అతని పాట చిత్రభ్రమలకు గురిచేస్తుంది. జీవితాన్ని మరింత మధురఫలంగా మారుస్తుంది. గోరటి వెంకన్న పాట వింటే దుఃఖనదులు పొంగుకొస్తాయి. గల్లి చిన్నదెట్లయిందోనన్న ప్రశ్న మొదలవుతుంది. ప్రశ్నలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చి వ్యవస్థను కుళ్లబొడుస్తాయి. పల్లెలు ఎందుకు కన్నీరు పెడుతున్నాయి? సమస్త వృత్తుల జీవన సౌందర్యం, పనిముట్లు ఎట్లా ఆగమైపోయినాయో! పాట తేటతెల్లంజేసి నిద్రాణంగా ఉన్న మెదళ్లను తట్టిలేపుతుంది. గ్లోబలైజేషన్ ఆక్టోపస్‌లా విస్తరించినాక పల్లెలు, పల్లెల జీవనం విధ్వంసానికి గురయ్యాయి. గోరటి వెంకన్న ఈ ధ్వంస రచనను చూసి దుఃఖించి, వేదనకు గురై 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల' అంటూ అద్భుతంగా రాసి ప్రజలను ఆలోచింపజేసి పాలకులకు సవాలు విసిరింది.

వెంకన్న పాటలు ఎరిక్ క్లాప్టన్‌ను, ట్రేసీచాప్‌మన్‌ను, బాబ్ డిలాన్‌ను గుర్తుకుతెచ్చి పాలమూరు నేల నుంచి విశ్వగీతాన్ని విన్పిస్తున్నట్లుంటుంది. పాలమూరు దుఃఖాన్ని ప్రపంచ దుఃఖంగా మార్చి ప్రపంచంలో వేదన, దుఃఖం ఒక్కటేనంటూ విశ్వగీతికలు అల్లుతాడు. వీరి పాటలు వింటూ మనల్ని మనం మరిచిపోతాం, మనలో పాట అంతరాంతరాల్లో ప్రవహిస్తుంది. పాట సిరలు ధమనుల్లోకి చొరబడి నిన్ను ద్రవీభూతుణ్ని చేస్తుంది. జ్వరపీడితుణ్ని చేస్తుంది. మనలో ఇంకిపోయిన మనిషి జాడను పట్టుకొస్తుంది. మన జీవన లాలసను సున్నితంగా మీటుతుంది. వెంకన్న పాట నిస్సారమైన బతుకులకు ఆశను చిగుర్చి సారవంతం చేస్తుంది!

గోరటి వెంకన్న పాటలు వింటే సంచారులు, బైరాగులు, సిద్ధులు, నాథ్‌లు, జంగమ దేవరలు, అచల సాంప్రదాయులు, బౌద్ధ సాధకులు, శ్రమణులు, భక్తకవులు అందరూ స్మరణకొస్తారు. కబీరు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మం, దున్న ఇద్దాసు లాంటి వైతాళికులు కళ్లముందు కదలాడుతారు. వారి వారసత్వమంతా పుణికిపుచ్చుకుని పాటను అపురూప దృశ్యకావ్యంగా, ఒక గొప్ప ప్రదర్శనగా, సాంప్రదాయ జీవన లక్షణంగా చూపి మనల్ని కరిగిస్తాడు, కలవరపెడతాడు, ముగ్ధుల్ని చేస్తాడు, మురిపిస్తాడు. జీవితంలోని అనేక పార్శ్వాల్ని తట్టుకుంటూపోతాడు. అగోరటి వెంకన్న పాటల జడివానలో తడిసిముగ్ధులైనవారు కోట్లల్లో. ఏ ప్రాంతం వారైనా వెంకన్న పాటని హత్తుకుంటారు. వెంకన్న పాటల నదిలో దూకి ఈదులాడుతారు. 'నిర్వికారి యొక్క చిరునవ్వు వెన్నెల' 'సెరువు ఊరి సెంద్రవంక' లాంటి ప్రాకృతిక సౌందర్యంలో పడి కొట్టుకుపోతాం. 'గాలి పెదవుల తాకి వెదురు గానాలు– నీలిమబ్బుల జూసి నెమలి నాట్యాలు వద్ది మద్దెల మీద వల్లంకి తాళాలు– ఆటపాటల దరువు కదలి తొలి గురువు' 'వల్లంకి తాళం' కవితలో అడవిలో రుతు సంచారం, ప్రకృతి విన్యాసాలు, ఆటలు, పాటలు స్థావర జంగమమంతా శివుని విబూదిలా కనిపించే చిత్రాలను అడవిలో చూపుతాడు, అడవే తొలిగురువు అని చాటింపు వేస్తాడు. గోరటి వెంకన్నలా పల్లెల్ని, పల్లెల సోయగాల్ని, వాటిలో జీవన తాత్వికతను పట్టుకున్న కవిని మనం చూడగలమా! నల్లతుమ్మలు, ఇసుక తెన్నెలు, గువ్వగూడులు, కానుగ నీడలు, మోదుగు మొగ్గలు, పానాదులు, చెరువులు, చెలుకలు, గునుగుపూలు, నీడలు, మొండిగోడలు, పరుపు బండలు, పైరగాలులు, తీతువు పిట్టలు, తిప్పతీగలు ఈ కవి హృదయంలో చొరబడి పరమాద్భుత కవితా వస్తువులుగా వెలిగిపోతాయి. ఏ ఇతివృత్తాన్ని తీసుకున్నా లోతుగా అన్వేషించుకుంటూ, అద్భుత పదచిత్రాలు అల్లుకుంటూ పోతాడు. మంత్రముగ్ధులు కావడం, నిశ్చేష్టులుగా మారిపోవడం ప్రేక్షకుల వంతవుతుంది. వీరి సత్యాన్వేషణకు, కొనగోటిపై కవితలను అల్లే నైపుణ్యానికి అబ్బురమనిపిస్తుంది.

వెన్నెల మీద ఎన్ని పాటలు రాలేదు, ఎందరు కవులు యుగళగీతాలు రాయలేదు. కానీ, గోరటి వెంకన్న చూసిన తీరు తెలుగు సాహిత్యంలోనే కాదు, ప్రపంచ సాహిత్యంలోనూ మరెవ్వరూ చూడలేదు. 'ఏటి తెప్పల నీదె పడవల పయనించు బంటి సుక్కల తోడి వెంటబడి కేళించు– నీలంపు మెత్తని నింగి తివాసిపై పసుపు లేత రంగు పరద ముసుగేసుకుని'– అంటూ వెన్నెలను అనేక పదచిత్రాలతో వర్ణిస్తుంటే ప్రబంధ కవులకే ఈర్ష్య కలుగకమానదు. ఏ కవియైనా సరే వర్ణనల సోయగాలకు పరమానందభరితుడు కాక తప్పదు. అంతటితో ఆగక 'రబయించి శయనించు వెన్నెల– రేయి మలిజాములో నవ్వు వెన్నెల' అంటాడు. 'పశువుకొక చింత, కసాయికొక చింత– ధర్మునకొక చింత, కర్మునకొక చింత నాకు నా చింత తనకు తన చింత' అని అంటుంది అక్క మహాదేవి. అట్లాగే అక్క మహాదేవి బసవేశ్వరుడి అనుభవమంటపంలో చేరి చెన్నమల్లికార్జుణ్ని వలచి చెప్పిన వచనాలను గుర్తుకుతెస్తాడు వెంకన్న. అచల సాంప్రదాయ భక్తకవులను, పాల్కుర్కి సోమనాథుని స్ఫురణకు తెస్తాడు. అవధూత కాశన్న, అచలముని జేజయ్య, హరయోగి చెన్నదాసు, చెంచు మల్లయ్య ఆధ్యాత్మిక గుబాళింపు తన పాటల్లో ప్రవహింపజేస్తాడు. 'వల్లంకి తాళం' కవితా సంకలనానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆలసెంద్రవంక, ఏకునాదంమోత, పూసినపున్నమి, రేల పాటలు వీరి ఇతర రచనలు. ఇవే గాక తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సారథి స్ఫూర్తిని రగిలించే ఎన్నో పాటలు రాశారు. తెలంగాణ వచ్చాక జలవనరులు, అభివృద్ధి ఫలాలు, తెలంగాణ అస్తిత్వం వల్ల ప్రజల భావోద్వేగాలపై 'రాములోరి సీతమ్మో సీతమ్మోరి రామయ్యో' అంటూ అద్భుత గేయం రాశారు. రాష్ట్ర రాజధానిలో బాబా సాహెబ్ అంబేద్కర్ 152 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పుడు 'బోధి నీడలో కొలువయిన ఓ ముని– వీధివీధిలో నీ వెలుగే ఆమని' అంటూ అద్భుతమైన పాట రాసి వారి వ్యక్తిత్వాన్ని, దార్శనికతను పాటలో స్ఫురింపజేశారు. ఈ పాటలు వినకపోతే జీవితంలోని ఒక అద్భుతమైన రాగరంజితమైన పార్శ్వం కోల్పోయే వారమని అనుకునేవారు లక్షల్లో ఉంటారు.

పాట ఎంకన్న హృదయంలో, ఇతరుల హృదయాల్లో గుడి కట్టుకుంటుంది. వీరు సామాజిక తాత్విక, ప్రాకృతిక పాటలే గాక సినీగేయ రచయితగానూ ఎన్నో సినిమాలకు పాటలు రాశారు. కుబుసం (పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల) మొదలుకొని శ్రీరాములయ్య, వేగుచుక్కలు, బతుకమ్మ, బందూక్, మల్లేశం, దొరసాని, షరతులు వర్తిస్తాయి, శీష్‌మహల్, అన్నదాత సుఖీభవ, మేమ్ ఫేమస్, ఎన్‌కౌంటర్, ఈసారైనా, నగరం నిద్రపోతున్న వేళ తదితర సినిమాలకు రచయితగా, నటుడిగా తన కళావైదుష్యాన్ని అందించారు. గోరటి వెంకన్నలో పాట ప్రాణవాయులీనమై తుంది కానీ, కవిత్వంలో కూడా ఎవరు చిత్రిక పట్ట లేని ఇమాజినేషన్స్, నుడికారాలు, భావుకత్వం ఆయన పండిస్తారు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు– నా యిచ్ఛయే గాక నాకేటి వెరపు?.. మాయమయ్యేదను నా మధురగానమున' అని దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసినట్టు%ూ% గుర్రం జాషువా పద్య వైదుష్యాన్ని అమితంగా ఇష్టపడే గోరటి వెం కన్న కవిత్వం నిండా ఆకలి మంటలు, అన్నార్థుల దుఃఖాలు, పల్లె విరాట్ చిత్రికలు వినీల నిర్మల కళిందసుతా నవనాట్య సంపదల్ గుబాళిస్తాయి. గుర్రం జాషువా గారన్నట్టు విశ్వనరుడు తెలు గునేల మీద జోల పట్టుకుని తిరిగే కవన భైరాగి గోరటి వెంకన్న.

## గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్.. ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు



ఇజ్రాయెల్– హమాస్‌ల (Israel-Hamas) మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం (Gaza Plan) ముగింపుకు ట్రంప్ (Donald Trump) సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ (India) కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (PM Modi) ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%ూవీ వీశీఱ%) మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలస్తీనాలో దీర్ఘకాలంగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో రూపొందించిన 20 సూత్రాల ప్రణాళికను వారు విడుదల చేశారు. కాల్పుల విరమణ విధివిధానాలను స్థూలంగా వివరించిన ట్రంప్ గాజాలో యుద్ధాన్ని నిలిపివేసేందుకు, బందీల విడుదలకు, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఎఅంతేకాదు ఈ ప్రతిపాదనలకు హమాస్ అంగీకరించని పక్షంలో ఆ గ్రూపును పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. గాజాలో శాంతి స్థాపనే ఈ ప్రణాళిక లక్ష్యమని నెతన్యాహు తెలిపారు. హమాస్ తన ఆయుధాలను పూర్తిగా వదిలిపెట్టాలని, గాజాలో శాంతియుత ప్రభుత్వం ఏర్పడాలని ఆయన చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. తమకు ఇంకా ముసాయిదా అందలేదని తెలిపిన హమాస్ ఆయుధాలు విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో కాల్పుల విరమణ, బందీలను 72 గంటల్లో హమాస్ విడుదల చేయడం, హమాస్ నిరాయుధీకరణ, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు దశలవారీగా ఉపసంహరణ, ట్రంప్ సారథ్యంలో గాజాలో ఆపద్ధర్మ ప్రభుత్వం వంటివి ఉన్నాయి. తన 20 సూత్రాల శాంతి ప్రతిపాదనపై స్పందించేందుకు హమాస్‌కు మూడు, నాలుగు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ట్రంప్ తెలిపారు. మిగిలిన అన్ని పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయని, హమాస్ సంతకం చేయకపోతే దాని కథ విషాదాంతం అవుతుందని హెచ్చరించారు.

## పండగవేళ అందంగా కనిపించాలంటే.. టమాటాతో ఇలా స్క్రబ్ చేసి చూడండి..మెరిసిపోతారంతే..!




టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా.. కేవలం కూరగాయ మాత్రమే కాదు..ఆరోగ్యంతో పాటు అందాన్ని కూడా రెట్టింపు చేసే అద్భుత ఔషధం. చర్మ సౌందర్యాన్ని పెంచడంలో టమాటా దివ్యౌషధంగా పనిచేస్తుంది. టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా, అరటిపండుతో స్క్రబ్ చేసుకోవచ్చు. టమాటా, అరటిపండు రెండిటినీ గుజ్జులా మిక్స్ చేసి ముఖాన్ని బాగా స్క్రబ్ చేసుకోవాలి. దీనితో చర్మం మృదువుగా మారుతుంది. అరటిపండులో ఉన్న పొటాషియం, విటమిన్స్ చర్మానికి బాగా అందుతాయి. మరో విధానంలో టమాటా, తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త కోకో పౌడర్ కూడా కలపాలి. దీంతో మన చర్మంపై ఉంటే డెడ్ స్కిన్ సేల్స్ కూడా తొలగిపోయి ముఖానికి పునరుజ్జీవనం అందిస్తుంది. తేనే ముఖానికి నేచురల్‌గా గ్లాసీ స్కిన్ అందిస్తుంది. ఎమూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తివంతమైన పండు.. 60ఏళ్లు దాటినా ఇక టమాటాతో అద్భుతమైన ఫేస్‌ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం 1 టమోటా, 1 టీస్పూన్ తేనె, 1 చిటికెడు పసుపు, 1 టీస్పూన్ నిమ్మరసం తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా తాజా టమోటాను బాగా కడిగి తొక్క తీసేసుకోవాలి. . ఇప్పుడు దాన్ని గుజ్జును వేరు చేసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె, చిటికెడు పసుపు కలుపుకోవాలి. తేనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది, పసుపు సహజ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇక ఒకవేళ మీ చర్మం జిడ్డుగా ఉంటే నిమ్మరసం కూడా కలుపుకోండి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని నుదిటిపై, బుగ్గలపై బాగా అప్లై చేయండి. కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోండి. ఇలా 20 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి గులాబీ రంగు వస్తుంది. టమాటలో సహజ ఆమ్లాలు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మపు రంగును కాంతివంతం చేస్తాయి, మెరిసేలా చేస్తాయి. ఇది చర్మానికి గులాబీ రంగును ఇస్తాయి.

# అటెన్షన్ ప్లీజ్.. గుళ్లకు వెళ్లే ప్రయాణికులుకు ముఖ్య గమనిక.. ట్రైన్‌లో వీటిని అస్సలు తీసుకెళ్లొద్దు!




సుదూర ప్రయాణాలకు తక్కువ ఖర్చుతో ప్రయాణించాలంటే రైల్వేలు ఉత్తమ మార్గం. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ అయిన భారతీయ రైల్వేలో నిత్యం అనేకమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. భక్తుల రద్దీ, భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ నిత్యం కొత్త రూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంటుంది. కానీ చాలా మంది ప్రయాణికులకు ఇవి తెలియక.. రూల్స్ అతిక్రమించి ఫైన్ కట్టడం, లేదా జైలు శిక్షను అనుభవిస్తున్నారు. భారతీయ రైల్వేలో నిత్యం లక్షల మంది ప్రజలకు ప్రయాణాలు సాగిస్తున్నారు. రైళ్లో ప్రయాణించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ అనేక మార్పులు తీసుకొస్తుంది. అందులో భాగంగానే కొన్ని కొత్త నియమాలను కూడా జోడిస్తుంది. వీటి గురించి తెలియక చాలా మంది.. రూల్స్‌ను అతిక్రమించి.. జైలు పాలు అవుతున్నారు. కాబట్టి తాజాగా ట్రైన్‌లో ప్రయాణించేప్పుడు తీసుకెళ్లకూడని వస్తువుల్లో మరి కొన్నింటిని యాడ్ చేసింది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. చాలా మంది ప్రయాణీకులకు స్టవ్‌లు, గ్యాస్ సిలిండర్లు, మండే రసాయనాలు, పటాకులు, గ్రీజు, పేలుడు పదార్థాలు వంటి వస్తువులు రైళ్లలో నిషేధించబడ్డాయని తెలుసు. కానీ మన తినే వస్తువుల్లో కూడా కొన్నింటి ట్రైన్‌లో తీసుకెళ్లడం నిషేదమని మీకు తెలుసా?.. అవును ట్రైన్ జర్నీలో ఎండిన కొబ్బరి కాయలను తీసుకెళ్లడాన్ని రైల్వేశాఖ నిషేదించంది. ఎందుకంటే దీని బయటి పొర గరుకుగా ఉండి, ఏదైనా ప్రమాదం జరిగితే త్వరగా మండే స్వభావాన్ని కలిగి ఉంటుంది కాబట్టి రైల్వే చట్టంలోని సెక్షన్ 164, 165 ప్రకారం ఈ ఎండు కొబ్బరిని ప్రమాదకరమైన వస్తువుల జాబితాలో చేర్చారు. ఈ రైల్వేశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఎండు కొబ్బరి కాయలను ట్రైన్‌తో తీసుకెళ్తే వాళ్లు భారీ జరిమానా లేదా జైలు శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది. రైల్వే చట్టంలోని సెక్షన్ 164 ప్రకారం, అనుమతి లేకుండా మండే లేదా ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్తే రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు జరిమానా విధించవచ్చు. కొన్నిసార్లు 3 ఏళ్లవరకు జైలు శిక్ష కూడా విధించవచ్చు. అయితే ఎక్కడికైనా తీర్థయాత్రలకు వెళ్లే భక్తులు.. మతపరమైన ప్రయోజనాల కోసం తమ పూజ సామాగ్రిలో భాగంగా ఒకటి లేదా రెండు కొబ్బరికాయలను తీసుకెళ్లవచ్చు. కానీ పెద్ద మొత్తం వాటిని తీసుకెళ్తే మీరు జరిమానా తప్పదు. అలాగే రైల్వే చట్టం, 1898 ప్రకారం, రైళ్లలో మద్యం సేవించడం లేదా మాదకద్రవ్యాల ప్రభావంతో ప్రయాణించడం ఖచ్చితంగా నిషేధించబడింది. హైడ్రోక్లోరిక్ యాసిడ్, టాయిలెట్ క్లీనింగ్ యాసిడ్, గడ్డి, ఎండిన ఆకులు, వ్యర్థ కాగితాల కట్టలు, నూనె, గ్రీజు, ఇతర మండే లేదా ప్రమాదకరమైన పదార్థాలు వంటి ప్రమాదకర రసాయనాలను కూడా ట్రైన్‌లో తీసుకెళ్లకూడదు.

# బ్లాక్ ఫ్రైడే సేల్స్.. హోటళ్ల బుకింగ్‌పై భారీ తగ్గింపు!



ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు.. బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో హోటళ్లపై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇది హోటల్ గదులు, విమానాలు, ప్యాకేజీల కోసం బుకింగ్ చేసుకోవడానికి మంచి సమయం. ముఖ్యంగా రాడిసన్ హోటల్స్ వంటి బ్రాండ్‌లు, ఎక్స్‌పీడియా వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఆఫర్లను అందిస్తున్నాయి. ఈ ఆఫర్లు త్వరగా ముగిసిపోతాయి. అందుకే త్వరగా బుక్ చేసుకోవడం మంచిది. ఈ బ్లాక్ ఫ్రైడే అమ్మకాలు తరచుగా నవంబర్ ప్రారంభంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ మధ్యకాలం వరకు ఉంటాయి. ఇది ప్రయాణికులు తమ 2026 ప్రణాళికల గురించి ఆలోచించడానికి సమయం ఇస్తుంది. రాబోయే వారాల్లో దుకాణదారులు హిల్టన్ వంటి ప్రధాన బ్రాండ్ల నుండి మ్యూజియం నుంచి హోటల్స్ వరకు అనేక రకాల హోటల్స్ అందుబాటులో ఉంటాయి. మారియట్ బోన్‌వోయ్ సేల్ దాని యాప్ ద్వారా బుక్ చేసుకునే ప్రయాణికులకు అత్యధిక డిస్కౌంట్‌లను అందిస్తుంది. ఈ బుకింగ్‌పై 25% తగ్గింపును అందిస్తుంది. వసతిపై 40% వరకు తగ్గింపును కూడా అందిస్తోంది. అంటు మీరు ఎక్కడైన ట్రావెల్ చేసినప్పుడు హోటల్ గదులను తక్కువ ధరల్లోనే బుక్ చేసుకోవచ్చు. ట్రావెల్ ఏజెన్సీ నెట్‌వర్క్ ఎన్వాయ్ సగం తగ్గింపుతో ట్రిప్‌లను అందిస్తుందని న్యూస్ సర్వీస్ నివేదించింది. అయితే ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు, సౌకర్యవంతమైన ప్రయాణికులకు ఈ సంవత్సరం డీల్స్ చాలా విలువైనది, డిస్కౌంట్ లగ్జరీ వెకేషన్లు, సాహసయాత్ర క్రూయిజ్‌ల నుండి రాత్రికి 100 కంటే తక్కువ ధర ఉన్న హోటళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. కంపెనీలు 2026 సంవత్సరాన్ని ఆకర్షణీయమైన బ్లాక్ ఫ్రైడే ప్రోత్సాహకాలతో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పెనిన్సులా హోటల్స్ తన 12 లగ్జరీ ప్రాపర్టీలలో గ్లోబల్ సేల్‌ను నిర్వహించడం ఇదే మొదటి సంవత్సరం. నవంబర్ 27 నుండి డిసెంబర్ 3 వరకు బుక్ చేసుకునే అతిథులకు డిసెంబర్ 1 నుండి మార్చి 31 వరకు బసపై 20% తగ్గింపు లభిస్తుంది. పెనిన్సులా హాంకాంగ్‌లో ప్రీసేల్ రేట్లు దాదాపు 590 నుండి ప్రారంభమవుతాయి.


# వామ్మో.. వెండి ధర రూ.6 లక్షలు దాటనుందా..? షాకింగ్ న్యూస్!

అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే.. ప్రస్తుతం మార్కెట్లో వెండికి భారీగా డిమాండ్ ఉంది. దీని ధర రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఎందుకంటే సిల్వర్‌ను ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరికరాల్లో వాడకం ఎక్కువగా ఉండటంతో దీని ధర మరింతగా పెరుగుతోంది. ప్రపంచ స్టాక్ మార్కెట్ చరిత్రలో కనీవిని ఎరుగని మహా పతనం ఇప్పటికే ప్రారంభమైందని ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడైన పుస్తకాల్లో ఒకటైన 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత, అమెరికన్ బిజినెస్‌మెన్ రాబర్ట్ కియోసాకి ఇన్వెస్టర్లను హెచ్చరించారు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో సురక్షితమైన పెట్టుబడికి పేరున్న బంగారం, వెండి ధరలు ముమ్ముందు భారీగా పెరగనున్నాయని కియోసాకి అంటున్నారు. ప్రస్తుతం 50 డాలర్ల స్థాయిలో ఉన్న ఔన్స్ సిల్వర్.. త్వరలోనే 70 డాలర్లకు దూసుకుపోవచ్చని, వచ్చే సంవత్సరం చివరినాటికి 200 డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి రూ.1.69 లక్షలు పలుకుతోంది. కియోసాకి అంచనాల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి 200 డాలర్లకు పెరిగితే.. దేశీయంగా కిలో వెండి రూ.6.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ




పోర్ట్‌ఫోలియోను సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే పెట్టుబడుల విలువను పెంచగలవని ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) కంపెనీల షేర్లలో ఏర్పడిన భారీ బుడగ ఎప్పుడైనా పేలవచ్చన్న ఆందోళనలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడికి లోనవుతున్నాయని కియోసాకి పేర్కొన్నారు. ఇందుకు తోడు ఏఐ టెక్నాలజీ దెబ్బకు ఉద్యోగాల ఊచకోత కూడా ఇప్పటికే మొదలైందని, రాబోయే సంవత్సరాల్లో ఇది తారాస్థాయికి చేరుకునే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. లక్షల్లో ఉద్యోగాలు హరించుకుపోతే.. రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా కుప్పకూలుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# సేంద్రీయ వ్యవసాయం నుండి సౌరశక్తి వరకు.. పతంజలి పర్యావరణాన్ని ఎలా కాపాడుతోంది?




పతంజలి ఆయుర్వేద్ సంస్థ సేంద్రీయ వ్యవసాయం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు చురుకుగా పనిచేస్తోందని పతంజలి ఆయుర్వేద్ పేర్కొంది. సేంద్రీయ ఎరువులను అభివృద్ధి చేయడం, సౌరశక్తిని ప్రోత్సహించడం, వ్యర్థాలను కంపోస్ట్ చేయడంలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది. పతంజలి ఆయుర్వేద్ తన పర్యావరణ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన కృషి చేస్తోందని పేర్కొంది. స్వామి రామ్‌దేవ్ నాయకత్వంలో కంపెనీ ఆయుర్వేద ఉత్పత్తులను ప్రోత్సహించడమే కాకుండా స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాలలో అనేక కొత్త చర్యలు తీసుకుందని పతంజలి పేర్కొంది. ఈ కార్యక్రమాలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం:**

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పతంజలి కంపెనీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కంపెనీ రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించే సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులను అభివృద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు నేల సారాన్ని మెరుగుపరుస్తాయి. పంట నాణ్యతను పెంచుతాయి. ఎనిమిది రాష్ట్రాలలో 8,413 మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. వారికి సేంద్రీయ వ్యవసాయాన్ని స్వీకరించడంలో సహాయపడింది. ఇది నేల, నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గించింది. అలాగే జీవవైవిధ్యాన్ని కూడా ప్రోత్సహించింది.

**సౌరశక్తిలో కూడా పని చేయండి:**

పతంజలి సౌరశక్తి రంగంలో కూడా చురుగ్గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా సౌరశక్తి, ఇన్వర్టర్లు, బ్యాటరీలు వంటి ఉత్పత్తులను తమ కంపెనీ మరింత సరసమైనదిగా చేసిందని పతంజలి పేర్కొంది. ప్రతి గ్రామం, పట్టణంలో 'పతంజలి ఎనర్జీ సెంటర్లను' స్థాపించడం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ చౌరవ పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామీణ వర్గాలకు సరసమైన విద్యుత్తును కూడా అందిస్తుంది.

**వ్యర్థాల నిర్వహణలో ఆవిష్కరణలు:**

పతంజలి విశ్వవిద్యాలయం పొడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం మరియు ఆవు పేడ నుండి యాగ పదార్థాలను తయారు చేయడం అనే ప్రత్యేకమైన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పతంజలి పేర్కొంది. ఇది పురాతన జ్ఞానం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రత్యేకమైన మిశ్రమం, ఇది వ్యర్థాలను తగ్గించడానికి మరియు స్థిరమైన పదార్థాలను సృష్టించడంలో సహాయపడుతుంది. ఈ చౌరవ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా సాంస్కృతిక విలువలను కూడా ప్రోత్సహిస్తుంది. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలకు కూడా తమ కంపెనీ ప్రాధాన్యత ఇచ్చిందని పతంజలి తెలిపింది. నీటిని ఆదా చేసే సాంకేతికతలను కంపెనీ స్వీకరించి, పెద్ద ఎత్తున చెట్ల పెంపకం ప్రచారాలను ప్రారంభించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఈ చర్యలు చాలా కీలకమైనవి.

# ఆదాయపు పన్ను శాఖలో ఈ 7 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా?

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు..

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు విభాగాల కింద జారీ చేస్తుంటుంది. ప్రతి నోటీసుకు ప్రతిస్పందించడానికి నిర్దిష్ట గడువు ఉంటుంది. మీరు ఉద్యోగం చేస్తుంటే లేదా మొదటిసారి మీ %×ు=% దాఖలు చేస్తుంటే ఈ నోటీసులను అర్థం చేసుకోవడం మీకు చాలా ముఖ్యం. ఏడు రకాల ఆదాయపు పన్ను నోటీసుల గురించి తెలుసుకుందాం.




**1. సెక్షన్ 143(1) ప్రాసెసింగ్ తర్వాత నోటీసు:**

మీ విజయవంతంగా ప్రాసెస్ చేయబడిన తర్వాత ఈ నోటీసు జారీ చేస్తారు. ఇది మీ పన్ను లెక్కలు సరిగ్గా ఉన్నాయో లేదో మీకు తెలియజేస్తుంది. ఏవైనా అసమతుల్యతలను తనిఖీ చేస్తుంది. ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని సరిదిద్దమని మిమ్మల్ని అడుగుతారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంది.

**2. సెక్షన్ 139(9) లోపభూయిష్టంగా ఐటీఆర్ నోటీసు:**

మీ ఐటీఆర్ అసంపూర్ణ సమాచారంతో దాఖలు చేస్తే లేదా తప్పు ఫారమ్‌ను ఎంచుకుంటే ఈ నోటీసు జారీ చేస్తారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 15 రోజుల సమయం ఉంది.

**3. సెక్షన్ 142(1) ఐటీఆర్ దాఖలు చేయనందుకు నోటీసు:**

మీకు పన్ను విధించదగిన ఆదాయం ఉండి. మీ ఐటీఆర్ దాఖలు చేయకపోతే మీకు ఈ నోటీసు అందవచ్చు. పన్ను విధించదగిన ఆదాయం ఉన్నప్పటికీ మీరు మీ రిటర్న్‌ను ఎందుకు దాఖలు చేయలేదని నోటీసు ద్వారా అడుగుతుంది. మీకు ప్రతిస్పందించడానికి 15 రోజుల సమయం ఉంటుంది.

**4. సెక్షన్ 143(2) ఐటీఆర్ పరిశీలనకు నోటీసు:**

ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను పరిశీలించాలనుకుంటే ఈ నోటీసు పంపబడుతుంది. ఇది మీ క్లెయిమ్‌లు, తగ్గింపులు మరియు పత్రాలను అడగవచ్చు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి దాదాపు 15 రోజుల సమయం పడుతుంది.

**5. సెక్షన్ 148 తప్పిపోయిన ఆదాయంపై నోటీసు:**

పన్ను చెల్లింపుదారుడి ఆదాయం తక్కువగా అంచనా వేయబడిందని లేదా అంచనా నుండి తప్పించుకున్నారని నమ్మడానికి అసెస్సింగ్ అధికారికి చెల్లుబాటు అయ్యే కారణాలు ఉంటే ఈ నోటీసు అందజేస్తుంది. మీరు అసలు అంచనాలో మీ ఆదాయం మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని వెల్లడించకపోతే జారీ అవుతుంది. గతంలో దాఖలు చేసిన రిటర్నులలో లోపం ఉంటే జారీ చేస్తారు. ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంటుంది.

**6. సెక్షన్ 245 చెల్లించని పన్నుల వాపసు, సర్దుబాట్లు:**

మీ పన్ను వాపసు మీ మునుపటి పన్ను బకాయిలకు సర్దుబాటు చేయకపోతే ఈ నోటీసు పంపుతుంది. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజులు కూడా ఉన్నాయి.

**7. సెక్షన్ 154 ఐటీఆర్‌లో లోపాల నోటీసు:**

ఐటీఆర్ ప్రాసెస్ చేసిన తర్వాత ఏదైనా లోపం గుర్తిస్తే సెక్షన్ 154 కింద నోటీసు పంపుతుంది. ఐటీఆర్ దాఖలు చేసిన నాలుగు సంవత్సరాలలోపు ఈ నోటీసు జారీ అవుతుంది.




# ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఇదే! ధరెంతో తెలిస్తే.. తాగకుండానే కిక్కు ఎక్కేస్తుంది!

మద్యం ధరలు పెరిగితే వినియోగదారులు ఆందోళన చెందుతారు, కానీ రూ.35కే మద్యం లభించే చోటుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం వియత్నాంలో దొరుకుతుంది. అక్కడ కేవలం 35 రూపాయలకే మద్యం పొందవచ్చు. ఉక్రెయిన్, జాంబియా వంటి దేశాల్లో కూడా తక్కువ ధరలకే మద్యం అందుబాటులో ఉంది. నిత్యం వినియోగించే వస్తువుల ధరలు పెరిగితే అవి వాడేవారు ఆందోళన చెందుతారు, ఎందుకిలా పెంచుతున్నారంటూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. కానీ, ఒక్క మద్యం వినియోగదారులు మాత్రం పాపం ఎంత ధర పెరిగినా ఎలాంటి కంప్లైంట్ చేయరు. అయితే ప్రస్తుతం మద్యం ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయి. గతంలో ఫుల్లు తాగే వారు.. అధిక ధరలతో ఇప్పుడు హాఫ్‌తోనే సరిపెట్టుకుంటున్నారు. లేదా గతంలో కాస్ట్లీ మద్యం తాగిన వారు ఇప్పుడు కాస్త తక్కువ రేటు మందు తాగుతున్నారు. అలాంటి వారందరికీ ఒక సూపర్ న్యూస్ ఏంటంటే.. ఒక చోట మద్యం కేవలం రూ.35లకే లభిస్తుంది. ప్రపంచంలో అత్యంత చౌకైన మద్యం ఇదే. వియత్నాం దేశంలో ఈ చౌకైన మద్యం లభిస్తుంది. వియత్నాంలో ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఉంది, దీని ధర కేవలం 35 రూపాయలు. వియత్నాం తర్వాత అత్యంత చౌకైన ఆల్కహాల్ ఉక్రెయిన్‌లో లభిస్తుంది. ఉక్రెయిన్‌లో కేవలం 45 రూపాయలకే కూడా చౌకైన ఆల్కహాల్ అందుబాటులో ఉంది, ఇక్కడ ఒక బాటిల్ ధర దాదాపు 75 రూపాయలు.



# మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్‌లో బాబాయ్-అబ్బాయ్ భేటీ





రామ్ చరణ్ టీషర్ట్ తొడుక్కుని రేబాన్ తో అల్ట్రా మోడ్రన్ డిజైనర్ లుక్కులో కనిపించగా, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో చాలా సింపుల్ గా ఆధ్యాత్మిక పంథాలో కనిపించారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఈ రోజు సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేశారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాబాయ్, అబ్బాయిల ఈ కలయికకు సంబంధించిన ఫోటోలు -ఇతర వివరాలు ప్రస్తుతం సాషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అమరావతిలోని ఏసీఏ (ూజూ) ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే -ఆంధ్ర ప్రీమియర్ లీగ్- మ్యాచ్‌లకు హాజరయ్యేందుకు రామ్ చరణ్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. ఈ టోర్నమెంట్‌కు వెళ్లే ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ ఆఫీస్‌కు వెళ్లి పవన్ కళ్యాణ్ ని ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. ఈ మర్యాదపూర్వక భేటీ అనంతరం రామ్ చరణ్ అమరావతి క్రికెట్ స్టేడియానికి బయలుదేరి వెళ్లారు. ముఖ్యంగా ఈ భేటీ సమయంలో బాబాయ్ - అబ్బాయ్ డ్రెస్సింగ్ సెన్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. రామ్ చరణ్ టీషర్ట్ తొడుక్కుని రేబాన్ తో అల్ట్రా మోడ్రన్ డిజైనర్ లుక్కులో కనిపించగా, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో చాలా సింపుల్ గా ఆధ్యాత్మిక పంథాలో కనిపించారు. బాబాయ్ - అబ్బాయ్ పూర్తిగా ఒకరికొకరు విరుద్ధమైన దుస్తులలో కనిపించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారాయి. -ఆంధ్ర ప్రీమియర్ లీగ్- మ్యాచ్‌ల షెడ్యూల్ గురించి.. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ూజూ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న -ఆంధ్ర ప్రీమియర్ లీగ్- (ూూూ) మ్యాచ్‌లు క్రికెట్ ప్రేమికులను విశేషంగా అలరిస్తున్నాయి. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మొత్తం ఆరు జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఈ జట్ల మధ్య లీగ్ దశలో హోరాహోరీ పోరాటాలు సాగేలా షెడ్యూల్‌ను పక్కాగా రూపొందించారు. లీగ్ మ్యాచ్‌లు పూర్తయిన తర్వాత పాయింట్ల పట్టికలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫైయర్ -ఎలిమినేటర్ మ్యాచ్‌ల ద్వారా నాకౌట్ దశకు చేరుకుంటాయి. ఈ టోర్నమెంట్‌లోని అత్యధిక మ్యాచ్‌లు... కీలకమైన ఫైనల్ పోరు అమరావతిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంతో పాటు వైజాగ్, అనంతపురం వంటి ప్రధాన వేదికలపై నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు వీలుగా కొన్ని రోజుల్లో డబుల్ హెడర్స్ (ఒకే రోజు రెండు మ్యాచ్‌లు) ఉండేలా మధ్యాహ్నం- సాయంత్రం సమయాల్లో మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో టీ20 ఫార్మాట్‌లో సాగే ఈ మ్యాచ్‌లు స్థానిక క్రికెట్ ప్రతిభను వెలికితీయడంతో పాటు అభిమానులకు సరికొత్త వినోదాన్ని అందిస్తున్నాయి.

# పవన్ ‘అడ్వాన్స్’ కమిట్మెంట్.. ఇప్పుడు క్లియర్ అయినట్లేనా?

**ఓజీతో భారీ విజయాన్ని అందుకున్న పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజీత్ కాంబినేషన్ పై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.**

ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు, జనసేన కార్యక్రమాలు, ప్రజా సేవ.. ఇలా కొంచెం కూడా తీరిక లేకుండా గడుపుతున్న పవన్ కళ్యాణ్ మళ్లీ సినిమా సెట్స్ పైకి ఎప్పుడు వస్తారన్న ప్రశ్నకు ఇంట్రెస్టింగ్ ఆన్సర్ దొరికినట్లుగా కనిపిస్తోంది. తాజాగా ఓజీ 2కి సంబంధించి జరిగిన ఇన్సిడెంట్స్ చూస్తుంటే.. పవన్ గతంలో ఇచ్చిన కమిట్మెంట్ ను ఆ ప్రాజెక్ట్ ద్వారానే పూర్తి చేసే ప్రయత్నం జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. ఓజీతో భారీ విజయాన్ని అందుకున్న పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజీత్ కాంబినేషన్ పై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఆ చిత్రానికి సీక్వెల్ లేదా ప్రీక్వెల్ ఉంటుందని ముందే ప్రకటించారు. అయితే పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో పూర్తిగా బిజీగా ఉండటంతో ఓజీ 2 ఇప్పట్లో ప్రారంభం కావడం కష్టమేనని చాలా మంది భావించారు. కానీ రీసెంట్ గా మాత్రం అప్డేట్స్ అందరినీ షాక్ కు గురిచేస్తున్నాయి. సుజీత్ ఫారిన్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే కథా చర్చలు ప్రారంభమయ్యాయి. పవన్, సుజీత్ కలిసి స్క్రిప్ట్ డిస్కషన్స్ లో పాల్గొన్న ఫోటోలను పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పంచుకోవడంతో ఆ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు వెళ్తోందనే సిగ్నల్స్ కనిపించాయి. దీంతో ఓజీ 2పై అభిమానుల్లో కొత్త జోష్ నెలకొంది.



అయితే సీక్వెల్ నిర్మాణానికి సంబంధించి ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రచారం జోరుగా సాగుతోంది. ఫస్ట్ పార్ట్ ను నిర్మించిన డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ స్థానంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఆ ప్రాజెక్టులో పార్టనర్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని చర్చ సాగుతోంది. దీనికి ప్రధాన కారణంగా పవన్ గతంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కు ఇచ్చిన మాటను ప్రస్తావిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కోసం పవన్ ఒక సినిమా చేస్తానని ముందుగానే అంగీకరించారని, అందుకు అడ్వాన్స్ కూడా తీసుకున్నారని వినకిడి. అయితే రాజకీయ బాధ్యతల కారణంగా మరో ప్రాజెక్ట్ ప్రారంభించడం కంటే ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఓజీ 2 ద్వారానే ఆ కమిట్మెంట్ పూర్తి చేయాలని పవన్ భావిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు ఓజీ పార్ట్-2లో పవన్ కళ్యాణ్ సొంత బ్యానర్ ‘పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్’ కూడా సహ నిర్మాతగా ఉండొచ్చన్న ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. అసలు నిర్మాత ఎవరు? నిర్మాణ బాధ్యతలు ఎలా ఉండబోతున్నాయి? అన్న విషయాల్లో క్లారిటీ రావాల్సి ఉంది. అయితే ఈ ఏడాది చివర్లో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. పవన్ తన ప్రభుత్వ బాధ్యతల మధ్య కొంత సమయం కేటాయించి ఫస్ట్ స్టేజ్ షూటింగ్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అనంతరం 2027లో పూర్తి స్థాయి షూటింగ్ జరగొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా ఇప్పుడు ఓజీ 2 కేవలం సీక్వెల్ మాత్రమే కాదు.. పవన్ కళ్యాణ్ గతంలో ఇచ్చిన ఒక కీలక కమిట్మెంట్ కంప్లీట్ చేసే ప్రాజెక్ట్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు వినిపిస్తున్న ఒక్క ప్రశ్న.. పవన్ అడ్వాన్స్ కమిట్మెంట్ నిజంగానే ఓజీ 2తో క్లియర్ కాబోతుందా? అనే దానిపైనే. అభిమానులు కూడా అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అయ్యయ్యో! దిశాపటానీ-జాక్విలిన్ బికినీ సీన్స్ కట్.. ఏకంగా 18 సీన్లు లేపేసారు!

*అయితే ఈ సినిమా రన్‌టైమ్‌పై హీరో అక్షయ్ కుమార్ గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ ఇప్పుడు ప్రేక్షకులలో కాస్త గందరగోళాన్ని సృష్టించింది.*

అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన భారీ మల్టీస్టారర్ చిత్రం -వెల్కమ్ టు ది జంగిల్- వచ్చే శుక్రవారం విడుదలకు సిద్ధమవుతూ.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్‌ను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యుఏ సర్టిఫికేట్‌ను జారీ చేసింది. దీనివల్ల ఈ సినిమా మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. అయితే ఈ సర్టిఫికేషన్ ప్రక్రియలో భాగంగా సినిమాకు పలు మార్పులు, చేర్పులు (ఎడిట్స్) తప్పలేదు. తాజా కథనాల ప్రకారం.. సెన్సార్ బోర్డు క్లియరెన్స్ ఇవ్వడానికి ముందు ఈ చిత్రానికి సీబీఎఫ్‌సి ఏకంగా 18 కట్స్ సూచించింది. బోర్డు సిఫార్సుల మేరకు కొన్ని డైలాగ్‌లను మార్చడంతో పాటు, పలు పదాలు మరియు కొన్ని ప్రస్తావనలను మ్యూట్ చేయడం లేదా పూర్తిగా తొలగించడం చేశారు. సెన్సార్ బోర్డు సూచించిన ఈ ఎడిట్స్‌లో కొన్ని గ్లామరస్ విజువల్స్ తొలగింపు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హీరోయిన్లు దిశా పటాని, జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌లకు సంబంధించిన కొన్ని బికినీ షాట్స్, క్లోజప్ విజువల్స్ - కొన్ని సీక్వెన్సులను ట్రిమ్ చేశారు. వీటితో పాటు నియమ నిబంధనల ప్రకారం ఎక్కడైతే అవసరమో అక్కడ యాంటీ-ఆల్కహాల్ (మద్యపాన వ్యతిరేక) హెచ్చరికలను కూడా జోడించారు. అయితే ఇన్ని మార్పులు చేసినా సినిమా నుండి తొలగించిన మొత్తం నిడివి కేవలం 10 సెకన్లు మాత్రమే కావడం గమనార్హం. ఈ ఎడిట్స్ తర్వాత లాక్ చేసిన -వెల్కమ్ టు ది జంగిల్- ఫైనల్ రన్‌టైమ్ 165 నిమిషాలుగా (2 గంటల 45 నిమిషాలు) నిర్ధారణ అయింది. ఈ ఏడాది విడుదల కానున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్లలో ఇది అత్యంత సుదీర్ఘమైన చిత్రాలలో ఒకటిగా నిలవడంతో ఈ రన్‌టైమ్ ఇప్పుడు సినీ ప్రియులలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ సినిమా రన్‌టైమ్‌పై హీరో అక్షయ్ కుమార్ గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ ఇప్పుడు ప్రేక్షకులలో కాస్త గందరగోళాన్ని సృష్టించింది. మొదట ఈ సినిమా నిడివి దాదాపు నాలుగు గంటల వరకు రాగా... ఆ తర్వాత దాన్ని బాగా తగ్గించామని అక్షయ్ పేర్కొన్నారు. ఆ ఇంటర్వ్యూలో ఆయన సినిమా రన్‌టైమ్ 145 నిమిషాలు అని ప్రస్తావించగా.. ఇప్పుడు సెన్సార్ సర్టిఫికేట్ ప్రకారం సినిమా నిడివి 165 నిమిషాలుగా ఉండటంతో అసలు రన్‌టైమ్ ఎంత అనే విషయమై చర్చ నడుస్తోంది. ఈ చిన్న కన్ఫ్యూజన్ పక్కన పెడితే.. ఎలాంటి పెద్ద అడ్డంకులు లేకుండా సినిమా సెన్సార్ క్లియర్ అవ్వడంతో అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఈ ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్, భారీ తారాగణం, కామెడీ జోనర్ కావడం వల్ల పార్ట్ 3పైనా ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు సెన్సార్ బోర్డు తొలగించిన గ్లామరస్ విజువల్స్ బాక్సాఫీస్ కలెక్షన్లపై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాయనే దానిపై ఇండస్ట్రీ విశ్లేషకులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కట్స్ వల్ల కొన్ని ప్రాంతాల మార్కెట్లలో సినిమా వసూళ్లపై స్వల్ప ప్రభావం పడే అవకాశం ఉందని కొందరు ట్రేడ్ అనలిస్టులు భావిస్తుండగా.. మరికొందరు మాత్రం ఈ తరహా సినిమాలకు కేవలం -వినోదం- మాత్రమే ప్రధాన బలమని, అది బాగుంటే ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని నమ్ముతున్నారు. దాదాపు రూ. 250-280 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ సవాలునే ఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే వారం థియేటర్లలోకి రానున్న ఈ సినిమా కమర్షియల్ గా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలవాలంటే.. మొదటి రోజు వచ్చే పాజిటివ్ టాక్ ప్రేక్షకుల నుండి వచ్చే రివ్యూలు అత్యంత కీలక పాత్ర పోషించనున్నాయి.

